ఈ దిగువ కనపరచిన ఫిక్చర్స్ నమ్మయి చేయుటకు సీల్డు టెండర్లు మునిసిపల్ కమిషనరుగారిచే 6—5—1977 తేదీ సాయంకాలము 4—00 గంటలకు తీసికొనబడి అదేరోజు సాయంకాలము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు డిపాజిట్టు రు. 750 మునిసిపల్ ఆఫీసులో చెల్లించి, టెండరుకు తలాకా జతపరిచి పంపవలెను. టెండరు షెడ్యూలు రు. 15—75 మునిసిపల్ ఆఫీసునందు చెల్లించి 5—5—1977 తేదీ లోపల పొందవచ్చును. మిగతా విషయములు మునిసిపల్ ఆఫీసులో పొందవచ్చును.

1. 60 వాట్సుబల్బుఫిక్చర్స్: 60 నెంబర్లు
2. 4 అడుగుల ట్యూబ్ లైట్ ఫిక్చర్స్: 30 నెంబర్లు

(సం) కె. వెంకట రెడ్డి,
కమీషనరు—ఇన్—చార్జ్,
మరియు స్పెషల్ ఆఫీసరు.
15.4.1977. అనంతపురము,

EDUCATIONAL

B. A. M. P. డిప్లొమా & మోటారు మెడికల్ ఫిట్ నెస్ ట్రెయినింగ్ 1.5.77 to 25.5.77 ప్రాస్పెక్టస్‌కు రు. 2 M O.
Gandhi Medical Institute (Reg)
Kalammagudi St., Tirupati.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. 4/77

పి. పి. జనరల్ సర్వీసులో డిప్యూటి రిక్రూట్‌మెంటు ద్వారా నియమింపబడుటకు డైరెక్టర్, సర్టిఫికేట్స్ కోర్సులకు ఒక ఖాళీకి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు: [1] బి.ఎస్.సి. [అగ్రికల్చర్] లో పార్టికల్చర్ ఒక పట్టభద్రుడు లేక డిగ్రీ.
[2] హార్టికల్చరల్ క్రాప్ ప్రత్యేక విషయంగా బెనటిక్స్ లేక ప్లాంట్ బ్రీడింగ్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా లేక ఒక సర్టిఫికేట్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసియుండవలెను.
[3] ప్రభుత్వ లేక ప్రముఖ సంస్థ ఒక హార్టికల్చరల్ సంస్థలో హార్టికల్చరల్ ఫారం లేదా గ్రేషన్ యొక్క స్వతంత్రాధికారిగా కనీసం 6 సంవత్సరములు పనిచేసిన అనుభవము.
[4] అర్హుడైనట్లు గార్డియన్‌గా సంతకాలు చేసిన దాఖలాలు పొందవలెను. వయస్సు 1—7—1977 తేదీకి 35 సంవత్సరములకు లోపల ఉండాలి. జీతం స్కేలు రు. 350—1425

ముగింపు తేది: 26-5-1977

పూర్తి వివరములు, దరఖాస్తు ఫారములకు, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్, హైదరాబాద్ వారికి దరఖాస్తు పెట్టుకొనవలెను. సదరు దరఖాస్తులోబాటు, అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైదరాబాద్ వారి పేర్న 21.4.1977 తేదీకి తర్వాత తీసుకొన్న రు. 2.50 విలువ గల క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్‌ఆర్డరును జతపర్చవలెను. దరఖాస్తు ఫారములను కమిషన్ కార్యాలయం కౌంటరులో 1 రూపాయి ఎగదుగా చెల్లించి కూడా పొందవచ్చును. కమీషన్ కార్యాలయం కౌంటర్ వద్ద పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు.

పేరు మార్పు

శ్రీమతి గుంజ విమ్యోజ్ము w/o శ్రీ టి. కె. రావు, వయస్సు 22 సం. ఇం. నెం. 16—9—612, పాతబుల్‌పేట, హైదరాబాదు జిల్లా, చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్, హైదరాబాదు జిల్లాలో నివసిస్తున్న నేను నా ప్రస్తుత పేరును "గుంజ కవితరావు"గా మార్చుకొనుచున్నానని ఇంతు మూలముగా యావన్మందికి తెలుపడమైనది.

EDUCA

పి.ఎం. కాస్, పి.ఎం. పి— పబ్లిక్ పిబ్లిమిస్టేషన్ పోస్ట్, 1978 (ఆంధ్రా)నూ రెండవ ఎడిట్ పోస్టల్ ట్యూటర్ పత్రికలు కండి. ప్రి టెస్ట్ రెండు రూపాయలు (పం.ఇ.) Shrishti Tutorials Hanumanpet, Vijayawada-3

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

"50"

FORM — STU — Scheme No. 100/77

(1964 ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనల యందలి 315 వ నిబంధన)

ప్రజల సౌకర్యములను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతంగాను, చౌకగాను, పొదుపుగాను, సక్రమ పద్ధతిలో మా రోడ్డురవాణా సర్వీసులను నిర్వహించుటకు ఈ క్రింది ప్రాంతము/మార్గములకు సంబంధించిన షెడ్యూలు— I లో తెలుపబడిన ప్రకారము రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్వహించవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర రవాణాసంస్థ అభిప్రాయములో నున్నది.

ఈ మేరకు ఈ క్రింది షెడ్యూలు—II లో గల పథకమును రాష్ట్ర రవాణా సంస్థ రూపొందించి, 1939 మోటారు వాహనముల చట్టం లోని 68— సి సెక్షన్ క్రింద ప్రజల యెరుకకు నిమిత్తము ఈ క్రింద ప్రకటింపబడుచున్నది.

షెడ్యూలు — I

1. ఈ పథకము ఉద్దేశించిన ప్రాంతము లేక మార్గము :— అనంతపూరు — చిన్నగనివల్లి.

షెడ్యూలు — II

1. మార్గం, (బయలుదేరుస్థలం, గమ్యస్థానం, మార్గములోని ముఖ్యస్టేషనులు, మార్గం దూరం). అనంతపూరు — చిన్నగనివల్లి, బత్తలపల్లి, ముడిగుబ్బ, ములకచేరువు, మహ్మదాబాద్, మరియు అమడగూరు మీదుగా (132 కి. మీ. లు)
2. ప్రాంతము (మార్గములపేర్లు బయలుదేరున్నలమలు, గమ్యస్థానము, మరియు మార్గమధ్య నున్న స్టేషనులు మరియు మార్గం దూరం).
3. టవును సర్వీసా లేకమఫిసిల్‌సర్వీసా లేదా రెండూచేరా. మఫిసిల్ సర్వీసు— స్టేజ్ క్యారేజి.
4. ఇతర వ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములు

పంచాంగం

2 శుక్రవారం
పత్రం శుభాకృత్
-54, రోహిణి
వ. 9—22 ల
రా.12—40 వ
11—
2—
1977 23 శనివారం
శుద్ధ పంచమి తె.4—15, మృగశిర
రా. 9—20, వర్జ రా. లేదు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒకరులేయని యొకనిరించి
[illegible]
[illegible]
[illegible]
(సుభాషితము)

శ్రీ వేంకటరావు సం. వైశాఖ శుద్ధ పంచమి
శుక్రవారం

నిత్యావసర వస్తువుల పంపిణీ

నిత్యావసర వస్తువుల పంపిణీకి వ్యతిరేకమైన యంత్రాంగం ఒకటి అవసరమని, ఇందుకు సంబంధించిన మంత్రిత్వ శాఖలో అప్పుడే పని ప్రారంభమైనదని కేంద్ర పౌర సరఫరాలశాఖ మంత్రి శ్రీ మోహన్ ధారియా మొన్న ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ చెప్పారు. ఇది జనసామాన్యానికి కొంత ఊరట కలిగించే విషయమే. నిత్య వాడకంలోని అనేక వస్తువుల ధరలు పెరిగి, ఆ పెరిగిన ధరలకు సరుకు దొరకక అవస్థ పడుతున్న సమయంలో ఇటువంటి అవసరమనడంలో తప్పేమీ లేదు. వివరాలు తెలిస్తే బాగుండేది. శ్రీ మోహన్ ధారియా సంకల్పించిన యంత్రాంగం ఏమిటో దాని విధంగా తీర్చగలుగుతుందో చెప్పలేము. నిత్యావసర వస్తువుల పంపిణీ, యంత్రాంగం అంటే శ్రీ ధారియా ఇప్పుడు ఏదో కొత్తగా చెపుతున్నట్టు అనిపిస్తున్నా, నిజానికి ఈ ఆలోచనలో కొత్త ఏమీ లేదు; ఇందుకు సంబంధించిన కృషి కొంత జరుగకపోనూ లేదు. దెనుకటి కాంగ్రెసు ప్రభుత్వం కూడా వినిమయదారుల ప్రయోజనాలు కాపాడేందుకని ప్రత్యేకం సివిల్ సప్లయిల సహకార శాఖ అంటూ ఒక శాఖను కొత్తగా ఏర్పాటు చేయడమేగాక, ప్రభుత్వ పరంగా నిత్యావసర వస్తువుల సంపిణీ వ్యవస్థను విస్తరింపచేయడానికి వీంతో కృషి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దేశంలో 213 నేల చౌకధర దుకాణాలు, సహకార స్టోర్యువీర్యడి, వాటిద్వారా గోధుమ, బియ్యం, పంచదార, వస్త్రం, పప్పు దినుసులు, వంట నూనెలు, కిరోసిన్ వగైరా సరుకుల వస్తువుల సరఫరా అవుతున్నాయంటే ఈ కృషి ఫలితమే నని చెప్పవచ్చు.

ఇప్పుడు ఇలా ఒక రకమైన సంపిణీ వ్యవస్థ లేదా యంత్రాంగం అమలులో వున్నప్పటికీ, అది దేశ జనాభాలో కనీసం పదోవంతుకికూడా సరిపోయేట్టు లేదన్నమాట నిజం; కనుకనే ఈ సంపిణీ వ్యవస్థ యొక్క ప్రయోజనం. జనబాహుళ్యానికి అందుబాటులో లేకుండా వుంది. ఈ వ్యవస్థను పటిష్ఠం చేసి, దేశావసరాలను తీర్చగలిగేటంత విస్తృతంచేయగలిగితేనే ప్రత్యేకం మరో సంపిణీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరమే వుండదు.

ఇప్పుడు ప్రభుత్వం సంకల్పించినట్టు శాశ్వతంగానో మరో విధంగానో నిత్యావసర వస్తువుల సంపిణీకి ఈ యంత్రాంగాన్ని సృష్టించినా సంపిణీతోపాటు, ఉత్పత్తిని గురించి కూడా పట్టించుకోక తప్పదు. ఇదివరకు ఈ సంగతి విస్మరించి సందులవే సంపిణీ వ్యవస్థ క్రమంగా పని చెయ్యలేదు. సంపిణీ కేంద్రాలను పెంచేశ్లడంతో పాటు, ఆ కేంద్రాలకు నిర్ణీతమైన ధరలకు సరుకు సప్లయిచేసే బాధ్యత కూడా ప్రభుత్వం అప్పచెప్పినప్పుడు గానీ ఆ కేంద్రాలు సక్రమంగా పని చెయ్యలేవు. ఇది సాధ్యమవాలంటేనిని మయ వస్తూత్పత్తిని ప్రోత్సహించడంతో సరిపోదు. ఆదిలో ఆ పరిస్థితులు ప్రభుత్వానికి పూర్తి అదుపు ఆజమాయిషీ అవసరం. మరి ఈ పరిస్థితిలో ప్రభుత్వం అందుకు సిద్ధంగా వున్నదా అన్నది సందేహం.

గాళి వాటలు

శ. 22-4-77

సంబాడు-ఎ

0 భక్తిరంజని, యాదగిరి సుప్రభాతం 6—55 విశాఖ సమాచార దేవ 8—30, శ్రీమతి రామమూర్తి:
10.
—40 కార్మికుల కార్యక్రమం
—వంట 1—30 తరుణి
—15 సంగీత సుధ: సి. కె. సి. జస్: క్లారినెట్ 5—30 సంగీత (విజయవాడ నుండి) 6—25 సుందర సంధ్యకే మనతంలో— గాయకం 7.15 —వాక్చిత్ర, పద్మిరాట్ల చరువులు: వర్ష 8—30 వైద్య సలహాపై గర్భస్రావం— ప్రసంగం 8—45 అతిథి సంగీతం: సి.విశ్వ 9—30 దక్షిణప్రాంత సంగీత సభ: కొత్తూర్ ఎస్.రాజరత్నం, వీరస్వామి: వాడ్యస్వరయుగళం.

హైదరాబాదు-బి

ఉ. 9—05, మ. 2—00, రా.9.00 వార్తలు సంగీత్.
సా. 1—45 వాద్య సంగీత్ 2—20 సిల్మానే 2—30 గజ్ల్.
రా 8—05 మరాటీ కార్యక్రమం 8—30 సుగమ్ సంగీత్ 9—30 వైరంగ్

యువవాణి

ఉ. 7—10 సుగమ్ సంగీత్ భ్యామల్ దివాకర్ 7—25 పాశ్చాత్య సంగీతం 7—55 యువవినోదిని తెలుగుదారి, కవితలు చిత్రసీమ 8—30 ఉర్దూ కార్యక్రమం.
సా. 5—30 విజ్ఞానశాస్త్ర పత్రికా కార్యక్రమం (ఉర్దూ) 6—15 కర్ణాటక సంగీతం ఎస్. వి. లలిత: వీణ 7—05 చైతన్య స్రవంతి.

విజయవాడ

ఉ. 6—10 భక్తిరంజని, దేవస్తుతి, వాతియాకలాం 8—30, 12—05 కన్నడ: మేనువు.
మ. 1—00 షడ్రుచులు
సా. 5—30 సంగీత దక్షిణ (పిల్లలకు) 7—15 సంగీతమాలు, సమాధాన సరళి, పిల్లా పరి వారుమళ్ళు— పి. ఉ. శ్రీరామ చంద్రమూర్తితో సంభాషణ 8—00 యువవాణి.

కడప

ఉ. 6—10 భక్తిరంజని: శ్రీ శారదా భజంగ స్తోత్రం, భక్తి కీర్తనలు 6—40 సుభాషితాలు 7—30 కర్ణాటక సంగీతం కె. సుబ్రహ్మణ్య శర్మ: వయోలిన్ 8—30 చిత్రమంజరి.
మ. 12—05 సంగీతామృతం: టి. కొండయ్య: వయోలిన్ 1—00 చిత్రలహరి
సా. 5—15 చిత్రమాల మనసులంతా ఒక్కటే నుండి 6—05 స్థానిక ప్రకటనలు 7—00 రాయలసీమ చరిత్ర వాతావరణం 8—00 షెడ్యూల్డ్ కులాల వారికి ఉద్యోగావకాశాలు 8—05 ఇంద్రధనుస్సు.
(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

ఉ. 9—30 తెలుగు కార్యక్రమం: సంప్రదాయ పాటకచంగం— మరపురాని మధుర స్మృతులు: పి. ఎస్. ఆర్. ఆంజనేయులు: పి. ఎ. కె. రంగారావు సోదాహరణ ప్రసంగం, చిత్ర సంగీతం.

మార్కెట్ ధరలు

బంగారం, వెండి ధరలు

హైదరాబాద్‌లో

హైదరాబాద్, ఏప్రిల్ 21 — బంగారం తులం

కొనుగోలు ధర	రూ. 692—00
అమ్మకపు ధర	రూ. 695—00

వెండి కిలో

కొనుగోలు ధర	రూ. 1260—00
అమ్మకపు ధర	1300—00
10 గ్రాములు ధర	13—25

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 21 : నూనె గింజల మార్కెట్లలో [illegible] క్లోజింగ్ ధరలు ఇట్లున్నాయి

వేరుశనగపప్పులు	100 కి. రూ.	297—00
నూనె	10 కి. రూ.	98 90
పిండి	70 కి. రూ.	40 00
నువ్వులు గింజలు	80 కి. రూ.	330 00
నూనె	10 కి. రూ.	81—50
పిండి	70 కి. రూ.	120—00

తెలుగు చచ్చుపడిందా? అకాడెమీకి పక్షపాతమా?

దేశ భాషలందు తెలుగు లెస్స అని మనం అనుకుంటేసుంటారులుఒప్పు కోకపోవచ్చు కాని మనది సహితం ఒక ముఖ్యమైన భాష అనికేంద్ర సాహిత్య అకాడెమీ లాంటి సంస్థలుగుర్తించకపోతే ఆ తప్పు ఎవరిది? తెలుగు కలం యింకి పోయిందా? ఇతర భాషల్లో వస్తున్నరచనలకంటే మనవి వాసిరకమా! లేకపోతే యిప్పుడు అకాడెమీ ప్రకటించిన బహుమతుల్లో తెలుగు కుతికి చోటు లేక పోవడం ఎందువలన?

1955 లో ప్రారంభించిన యీ వార్షిక సాహిత్య బహుమతులు తెలుగుకు రాక పోవడం యిది ఆరవసారి. రాజ్యాంగంలో గుర్తింపు పొందిన 15 భారతీయ భాషలతో బాటు, ఇంగ్లీషు, హైందీ, డోగ్రి, మణిపురి, రాజస్థానీ, కొంకణీ, నేపాలీ భాషలను అకాడెమీ గుర్తించి— సాహిత్య బహుమతులందజేయడం రచనలు ప్రకటించడం, సదస్సులు జరిపించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

బహుమతులు ప్రకటన జరిగిన రోజు యీ రచయితలకాడెమీ అధికారులతో ముచ్చటించినప్పుడు వారు చెప్పినది: "ఏ భాషకైనా బహుమతి లభించడం, రాక పోవడం అనేది ఆ భాషకు సంబంధించిన అకాడెమీ నిరాయక సంఘం తేలుస్తుంది. ఏకగ్రీవంగా గానీ, అధిక సంఖ్య బలంతో గానీ యీ సంఘంచేసే నిర్ణయంమీదే యిందుకు ఆధారం. అని భాషలకు బహుమతులిచ్చిన రోజుల్లో, మేలం అయిదారు భాషల కిచ్చిన రోజులున్నై". అంతవరకూ బాగానే వున్నది. కానీ యీ నిరాయకసంఘం యొక్క నియామకం, రచనలను ఎన్నిక చేసేటప్పుడు అవలంబించే పద్ధతి ఎలా వుంటాయి? ప్రతి భాషలోనూ పేరుపడ్డ కవులను విమర్శకులను ఒకపాతిక మందిని, 'అయ్యా మీ భాషలో క్రితం ముప్పేళ్లలో వచ్చిన ఉత్తమోత్తమమైన వాటి పేళ్ళు సూచించండి" అని అకాడెమి 'రహస్యంగా' అభ్యర్థిస్తుంది. ఒక్కొక్క వ్యక్తి మూడు నాలుగు అంతకు ఎంచి రచనల పేర్లు పంపవచ్చు. అలా వచ్చిన వాటిని పడపోత పట్టి పట్టికను కుదిస్తారు. అప్పుడు ముగ్గురు సభ్యులు గల ఒక పాలకుల సమూహాన్ని ఏర్పాటుచేసి వారిచేత ఆ పుస్తకాలను చదివిస్తారు. ఈ సంఘంలో ముగ్గురుగానీ, కనీసంయిద్దరు గానీ ఒకే పుస్తకం సూచించితే దానికి బహుమతి వస్తుంది. ఈ ముగ్గురు పాటకుల్లో ఒకరి పేరు మరొకరికితెలియ చేయబడదు గనుక వారి మధ్య సలహా సంప్రదింపులు జరగవు. అందుచేత ఒక్కొక్కసారి కొన్ని భాషలకు బహుమతి రాకపోవచ్చు అన్నారు అకాడెమీవారు.

సాహిత్యఅకాడెమీ ఒక్కొక్క భాషాసాహిత్యానికిలుచ్చే గుర్తింపును, దాని ప్రగతికై చేసే కృషిలోనూ, ఆ భాషకుసంబంధించిన సలహా సంఘం ఎంతో బాధ్యతాయుతమైన పాత్ర వహిస్తుంది . అయితే సంపత్సరాల కొకసారి యీసలహాసంఘం యొక్క నిదురాకుకం జరుగుతుంది. 1973—77కాలంలో తెలుగు సలహా సంఘ సభ్యులు, ప్రొ. సి.నారాయణ రెడ్డి, ప్రొ. జి. ఎన్. రెడ్డి, ప్రొ.దివాకర్ల వెంకటావధాని, దాశరథి,పోతుకూచి సాంబ శివరావు,వాసిరెడ్డి సీతాదేవి, మరు పూర్ణి కోదండరామిరెడ్డి,చోయ భీమన్న, డా. బి. గోపాలరెడ్డి, దేవులపల్లి రామానుజ రావు అయితే యీ కాలంలో యిప్పటివరకూ యిచ్చిన బహుమతుల్లో అన్నీ సలహా సంఘంసభ్యులుగానే వచ్చాయి. 1973 లో సి. నారాయణరెడ్డి రచించిన "మంటలు—మానవుడు, " 1974 లో దాశరథి రంగాచార్య "సమరం",1975లో బోయి భీమన్న వ్రాసిన "గుడిగెలు కాలిపోతున్నాయి" నిరాయం చేయబడ్డాయి. ఈ మూడు పద్యరచనలే ముగ్గురూ నిర్ణయించిన కథా ప్రతిభలో నిరంతర కృషిలోనూ గుర్తింపు పొందిన వారి. 1976లో అసలు బహుమతే లేదను కోండి.

ఇతరభాషల్లో పరిశీలిస్తే యీవిధంగా వుంటుంది. హిందీ భాషలో కూడా వాలుగు సంవత్సరాల్లోనూ మూడుసహా మతులుసలహాసంఘ సభ్యులకే లభించాయి మరాఠీలోను, బంగాలీలోనూ నాలుగు బహుమతులు సలహా సంఘ సభ్యులు కాని వారికే ప్రధానం చేయబడ్డాయి. సంహా సంఘ సభ్యత్వమే ఒక గుర్తింపు. ఆ సభ్యులే బహుమతి పొందడం జాస్తే మొదట మేము ప్రశ్నలు సంధి చేయక తప్పదు. మిగిలిన వారెవరూ అర్హమైన రచనలు చేయలేదా? వలు ప్రక్రియలలో పాపితి వ్యవసాయం కొనసాగుతున్నప్పుడు యాత్రా చందో రూపంలోనే సాగించిన రచనలు ఘనంగా వస్తున్నాయా? సలహా సంఘ సభ్యుల ప్రతిభను శంకించడానికి వీలు లేదు. కానీ నిష్పక్షపాతంగా వుండటం ఒక్కటే కాక నిష్పక్షపాతంగా వున్నారని మనకూటి ప్రజలు నమ్మడానికి వీలుగా కూడా నిర్ణయం జరిగితే మంచి తంగా వుంటుంది.

ఒక్కొక్క బహుమతికి రు. 5000 నగదు ప్రమాణ పత్రం, యింకా కొన్ని పుస్తకాల వంటివి ప్రదానం చేసేసాహిత్య అకాడెమీ కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ వారి గ్రాంట్లతో నడుస్తున్నది. 1974—75లో వీరి ఖర్చు రు. 1713756 అయితే యిందులో రు. 678741 జీత భత్యాలకు రు. 165000 అద్దె వస్తువులకు, రు. 110000 బహుమతులు, స్కాలర్‌షిప్‌లకు వచ్చిన్నున్నది. అకాడెమీ ప్రచురణల అమ్మకం, రాయల్టీలు, చందాలు, ప్రకటనల రూపములో ఆదాయంలో రు. 225635 ఈ మొత్తంలో పుస్తకాల అమ్మకం మీది ఆదాయం నికరంగా తెలియడం కష్టం. కానీ అమ్మకం అభివృద్ధి చేసే (సేల్స్ ప్రమోషన్) కార్యక్రమాలకు పెట్టిన ఖర్చు రు. 44,778. అంటే స్వైన ఖర్చిన ఆదాయంలో దాదాపు 20శాతం అన్న మాట. అయినా అసలు విద్యా సంస్థల్లో, పరిశోధనా సంస్థల్లో అకాడెమీ ప్రచురణలకు తగిన ప్రాచుర్యం లభించడం లేదు. సాహిత్యఖనూనులకు యీ ప్రచురణల వివరాలు తెలియజేసేవిధంగా మరికొన్నిపద్ధతులు, రూపొందిస్తే బాగుంటుంది.

బహుమతుల నిర్ణయంలో యింకా నిష్పక్షపాతమైన విధానం అనుసరించవలసిన అవసరం వున్నది. అధిక సంఖ్యలో పాటకులు విమర్శకులు, రచయితలు, మున్నయిన వారి అభిప్రాయం సేకరించేవ్యవస్థ ఏర్పడాలి. ప్రతి సర్దుబాటులోనూ ఏవో లోపాలు వుండకతప్పదు. కానీ వస్తువులం అనుసరిస్తున్న గోప్య విధానం మాత్రం హర్షణీయ దగ్గది కాదు.

—వి. శ్రీరామచంద్ర.

క్రొత్త మలుపు

ఆర్యా! జర్మనీయొక్క మచ్చలిక అక్షరాలను వాళ్లెవరి బియర్డ్ అను పత్రిక కరుదిలా పేర్కొన్నారు:

ఒకటి: దేవుడు ఎవరిని నాశనం చేయ దలచాడో వారికి మొదట అధికార పీఠ ఎత్తిస్తాడు.

రెండు : బాగా పికటి పడిన తిరువాళ గాని నక్షత్రాలు కనిపించవు.

ఈ రెండు మాటలలోని సత్యాన్ని ఇటీవలి లోకసభ ఎన్నికలు రుజువు చేశాయి.

దేశం కొత్తమలుపు తిరుగు తున్నది. ఖరీదైన అనుభవాలను ప్రజలు పొందారు. ఏళ్ళంతం మంచిదైనా అతిరథ రెడ్డిగారి జీవితం తిరుగుతకని తేలింది.

జనిత కాలంలో వుంటే మంచి మాటలు అంతే వర్ణింప వీలుకాదేది.

ఏది తేలిస్తే నీకు అన్నీ తెలుస్తాయా అని అడ్డదారులు తొక్కి అడ్డుకున్నారు. అది పిండాలను పెడుతూ ఉన్నారు. కాని, ఏది అడ్డు పెడ్డు నీకు అన్నీ తెలుస్తాయా అని ఎవరికుంటుంది అడ్డుపడ్డు.

ఆలోచిస్తూ కూర్చుంటే మనకి ఆధారం ఎక్కడ కనుపించదు కాబట్టి ఇప్పుడు ఉన్నది ఉన్నట్టుగా తీసుకుంటున్నాం.

ప్రపంచంలో అనేక ఇజాలు వచ్చాయి, అవి వ్యక్తులయొక్క అభ్యర్థనలు, అవి ఎప్పుడు ఉద్భవించాయో ఎవరికి తెలియదు, ఉనికిలోకి వచ్చాక సిద్ధాంతగోదిగా కూర్చి.

మనుషులంతా ఇలాగే ఆకాలంలో వచ్చారు. వ్యక్తిపూజకుగాక ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచించారు. ఏదో అధ్యాత్మికం.

సంఘ ప్రయోజనమే జీవిత ధ్యేయంగా పరిగణించి, అందుకై స్వప్రయోజనాన్ని బలిచేసి జీవనాధిన వారు మూడవ రకం. వీరు అసలు వుండరు. వున్నా రాజకీయాల్లోకి రారు.

ఈ మూడవ రకం మనుషుల్ని, జీవన విధానం రెండోరకం మనుషుల్ని రూపొందించే శక్తి ఏ సిద్ధాంతానికి వున్నదో చెప్పకాలి.

ఇవన్నీ పార్టీ పార్లమెంటు నిర్ణయం శ్రీ జనతా పార్టీ పరుగులకు పాంత్రి పనిచేస్తుందా, పనిచేయదా అ పక్షం భవిష్యత్తుకు, జనతా పార్టీని చీల్చనవసరం లేదు. ఆర్థికం అవసరం కలిగిస్తాయి.

కనుక కాలంగాక కర్తవ్యం కారణం కలిగేలా జనం రాజకీయాలలో జరిగిన మార్పులు శ్రేయస్కరం.

మన్నన నిరసరాలు, కృష్ణనగర్, మంగళూరు—6.

జరోజా వైద్యశాలకు కేసు

అయ్యా! శ్రీమతి పెర్సాండెజ్‌కు బెంజు మంత్రిమండలి బగ్గుమంగ వర్తించిన కేసు. శ్రీ పెర్సాండెజ్ శ్రీమతి గాంధీ ప్రభుత్వమును కూల్చివేయుటకు దుర్భుద్ధి కలిగి ఉన్నారని ఆరోపణ కూడా వచ్చింది. ఇరోజా వైద్యశాలకు కేసు పెట్టి గాంధి ప్రస్తావించిన ఖట్టుకథ అని శ్రీ మధుదండవతే పర్లాంచటం తురద్భుత మైనది. ఈ కేసు ఖట్టుకథ కాదనిపించి ఎక్కడైన శ్రీ పి. జి. కె. మిశ్రాగారు ఇచ్చిన సంతకాన్ని జంగ్లీనిన చిత్రకారుడు చేసిన వ్రాతాలు. ఈ వ్యవహారంలో అతికీలక పాత్ర వహించిన శ్రీ జార్జి పెర్సాండెజ్ ఒక క్రమంగా అర్థమను మీకుతుంది అర్థవ పించరు.

సంఘ ప్రయోజనమే జీవిత ధ్యేయంగా పరిగణించి, అందుకై స్వప్రయోజనాన్ని బలిచేసి జీవనాధిన వారు మూడవ రకం. వీరు అసలు వుండరు. వున్నా రాజకీయాల్లోకి రారు.

ఈ మూడవ రకం మనుషుల్ని, జీవన విధానం రెండోరకం మనుషుల్ని రూపొందించే శక్తి ఏ సిద్ధాంతానికి వున్నదో చెప్పకాలి.

ఇవన్నీ పార్టీ పార్లమెంటు నిర్ణయం శ్రీ జనతా పార్టీ పరుగులకు పాంత్రి పనిచేస్తుందా, పనిచేయదా అ పక్షం భవిష్యత్తుకు, జనతా పార్టీని చీల్చనవసరం లేదు. ఆర్థికం అవసరం కలిగిస్తాయి.

కనుక కాలంగాక కర్తవ్యం కారణం కలిగేలా జనం రాజకీయాలలో జరిగిన మార్పులు శ్రేయస్కరం.

మన్నన నిరసరాలు, కృష్ణనగర్, మంగళూరు—6.

లేఖలు

అయోధ్యకాండ

యామినీజాల పద్మనాభస్వామి

66 వ సర్గ

త్వయాచాపేన వీరేణ
వినాశ్యనన్ప్రమోహితాః
కథం వధ్యం వి పత్స్యామః
క్షత్రియోహ్యవిదూషితః 21

ప్రభూ! నీ విడుపు బ్రతికేభాగ్యం కూడా నూడు పోయింది. కుమారరత్నం రఘు రాదు దున్నాడనే ధైర్యం పోయింది.రాజ్యాధికార గర్వముతో భక్త మమ్ము గడ్డివరకల కన్నా హీనంగా చూసేకైక కాళ్ళు పట్టుకుని ఎలాగు ఉండగలము?

యథాధరరాజా రామశ్చ
లక్ష్మణశ్చ నృపాబలః
సీతయాసహ సంత్యక్తాః
సామన్యం సహోస్యతి 22

భవ బ్రతుకికి ఆధారమైన నిన్ను, వంశాలంకారులైన లక్ష్మణులను ముద్దు కోడల్ని సీతనూ వెగాట్టిన ఆ పాపాత్ములు ఇంకెవరని (గుణవంతుల్ని) బహిష్కరించరు?

(విద్యా, విషయ విచేకాలు గలవారికి భక్త అయోధ్యలో సుఖంగా ఉంటామనే ధైర్యం లేదు. స్వార్థపరులు, చెప్పుడు మాటలువినే వీచురాలున్న కైక. ఆలాటి వ్యక్తి అధికారంలో పాపజులులు బ్రతుకు ఉండదు.)

తాబాష్పేణచ సంవీతా
శోకేన విపులేన చ
జ్యేష్ఠస్వరత నిరపంతా
లాభమస్య పరస్త్రియః 23

ఈవిధంగా దశరథుని కాంతలు విపుల శోకముతో ఎడతెగని కన్నీటితో తుందిన మొగాలతో ఒక చోట మూగి నివారించ సాగారు.

నిశా చంద్ర విహీనేవ
స్త్రీవ భర్తృవినర్జితా
పురీనా రాజతాయోధ్యా
హినారాజ్ఞా మహాత్మనా 24

చంద్రుడులేని రాత్రివలే, భర్త విడిచిన భార్యవలే, దశరథ మహారాజు లేని అయోధ్య విధవ అయి వెలవెలాడజొచ్చింది.

బాష్పపర్యాకులజనా
మహాభూతకురాంగనా
శూన్య చత్వర వేశ్మాంతా న
బభ్రాజ యథా పురమ్ 25

పట్టణములో ఏ మనిషి మొగం చూచినా కన్నీటిధార. ఏ యిల్లాలును చూచినా హాహాకారం. ఏ అంగడి చూచినా మూతపడిన తలుపులు. ఏ ముంగిట చూచినా ముగ్గు కనిపించదు. ఎక్కడ వస్తుంది శోభ? మహానుభావుడు దశరథ మహారాజు తరలి పోయాడు.

(సశేషం)

ఆకాశవాణి సమస్యా

ఈ క్రింది 'మా ఊరి నిత్యవ్యయాలు' పంపిన వారందరికీ ఒక నెల రోజుల పాటు 'ఆంధ్రపత్రిక' కంప్యూటరు లాకర్యాన్ని ఇచ్చి విజయవాడ—హైదరాబాద్ నిలయంలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్యలను పోస్టుకార్డుల పైన వ్రాతమే వ్రాసి పంపవలెను. ఇతరత్రా పంపినవి పరిశీలించబడవు.

తిరుమనపల్లి సమస్య

మావూరి కంకర రోడ్డు పరిస్థితి బాగాలేదు. మరమ్మత్తు అవసరం,
రంగు ప్రభాకర్, తిరుమన పల్లి, పి—158. ఆకుం కొండూరు పోస్ట్, విజయవాడ తాలూకా, 53002.

వెలిదిండ్లలో

పంచాయతీ కార్యాలయం కప్పు పూర్తి కాలేదు. దానికి ఇప్పుడు కొందరు దుర్వినియోగం చేస్తున్నారు.
పై. బాలకృష్ణారెడ్డి. వెలిదిండ్ల, పులి వెందుల తాలూకా (కడప)

ఉప్పునీటి సమస్య

మా గ్రామం చుట్టూ నీటి ప్రవాహం లోపల అన్నీ కొరతలే. ఉప్పు నీరుతప్ప.
సాడే గణపతిరావు,కేర్.ఎన్.ఎన్.ఎం.ఎస్. పెరీలంకదీవి, పమకపల్లిపోస్ట్, రామచంద్రపురం తాలూకా (తూ. గో.)

దినఫలం

22-4-77 శుక్రవారం

శక సం 1899 వైశాఖ మాసం 2

మేషం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

వృషభం : మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. అధిక వ్యయం ఉరుగు తుంది.

కర్కాటకం : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

కన్య : రావలసినడబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

తుల : చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది.

వృశ్చికం : వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు అందగలదు.

ధనుస్సు: మీ కార్యక్రమాలకుమార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది.

మకరం : విద్యా నైపుణ్యానికి రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి.

కుంభం : అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

మీనం : మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

—మహేష్]

జాతీయ విత్తనాల సంస్థ అధ్యక్షపదవికి శ్రీ జె. ఆర్. వర్మ రాజీనామా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: జాతీయ విత్తనాల సంస్థ, వ్యవసాయ క్షేత్రాల సంస్థ అధ్యక్షుడు శ్రీ జె.ఆర్. వర్మ బుధవారం తమ పదవులకు రాజీనామా చేశారు. లోకసభ ఎన్నికలకు ముందు ఆయన ఈ పదవికి నియమింపబడ్డారు.

శ్రీ వర్మ ప్రముఖ కాంగ్రెసు నాయకుడు. ఉత్తరప్రదేశ్ మాజీ వ్యవసాయ మంత్రి. వయస్సు 73 సంవత్సరాలు.

చిత్రవిచిత్రం

"చరిత్ర హీనులు"

ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం సలహా సంపత్తితో వెలసిన శ్రీ చరన్ చిత్ర తల పెట్టిన సందేశాత్మక సాంఘిక చిత్రానికి 'చరిత్ర హీనులు' అన్న పేరునే భాయం

చేశారు. చరిత్ర హీనులు అనే పేరునుఎందుకు పెట్టారని చిత్ర నిర్మాతల్లో ఒకరైన గంగాధర్‌ని అడిగాను. పెద్దవాళ్ళు, కన్నవాళ్ళు చేసిన తప్పువల్ల అనాథులుగా మారిన ముగ్గురి పిల్లలు సంఘంచేత చరిత్రహీనులుగా చిత్రింపబడితే, ఆ పసిపిల్లలు పొరుపుంతో నలుదెసలా తిరిగి తమ తల్లిదండ్రులను గుర్తించి, తాము చరిత్ర హీనులుకాదు అని ఋజువు చేస్తారు. అందుకే మా చిత్రానికి 'చరిత్ర హీనులు' అని పేరుపెట్టాం అన్నారు గంగాధర్.

ముస్లింభయ్యాగా సత్యనారాయణ

అనాథలైన ఆ ముగ్గురి పిల్లల్ని చేరదీసి పెంచే ముస్లింభయ్యాగా సత్యనారాయణ నటిస్తున్న ఈ చిత్రంలో చంద్రమోహన్, రావుగోపాలరావు, కాంతారావు, సారథి, ప్రభ, జయలక్ష్మి, దీప, రాజేశ్వరి, మాస్టర్ రాము, బేబీ వరలక్ష్మి ముఖ్యపాత్రలను ధరిస్తున్నారు.

పదిరోజుల పూర్తి

ఏప్రిల్ మాసంలో జరిగిన 15 రోజుల మ్యాటింగ్‌తో 'చరిత్రహీనులు' పదిరోజుల పూర్తయింది. మేలో జరిగే మరో 15 రోజుల షెడ్యూలుతో చిత్రం పూర్తవుతుంది. జూన్‌లోగా విజయవాడలో విడుదలవుతుంది. కె. బాపయ్య స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి పద్మావతి గంగాధరరావు మాటలను, చక్రవర్తి సంగీతాన్ని, పి. భాస్కరరావు చాయను, జి. వి. సుబ్బారావు కళను, నరసింహారావు కూర్పును సమకూరుస్తున్నారు. శ్రీయుతులు సి. గంగాధర్, డి. రామశేషరెడ్డి నిర్మిస్తున్నారీచిత్రాన్ని.

—శ్రీనివాస్.

"మీ చిత్రాల్లో మూడేళ్ళు పటించడానికి కాంట్రాక్టు రాసిస్తా గానీ – మరి మధ్యలో మెటర్నిటీ లీవు కావల్సి వస్తే ఇస్తారా?"

సంగ్రహ వార్తలు

సాహిత్య పుస్తకాల ప్రచురణ

కేంద్రమంత్రి సలహా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ప్రభుత్వ స్థాయిలో సాహిత్య పుస్తకాలనుంచి అధునాతన వైజ్ఞానిక సాంకేతిక శాస్త్ర గ్రంథాల వరకు అన్నిరకాల పుస్తకాలు ఆర్థికంగా లభించేటట్టు కార్యక్రమం వారికి అందుబాటులో ఉండేవిధంగా ముద్రించేందుకు ప్రాధాన్యమివ్వాలని కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ ఎల్. కె.అడ్వాని ముద్రణ పరిశ్రమకు సలహా ఇచ్చారు. ముద్రణకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంతో పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిందిగా కూడా ఆయన కోరారు.

ఇంగ్లీషు ముద్రణలో విదేశాల స్థాయికి పై. పి. వి. రెడ్డి, కరుటూరు సత్యనారాయణ, చేరుకున్నా, భారతీయ భవన్లో ముద్రణ గొల్లాపిన్నిరామప్పశాస్త్రి, శ్రీ సుందరాచారి, శివశంకరస్వామి సాహితి, విద్యారంగాలకు చేసిన సేవలను సభలో ప్రస్తుతించారు.

శ్రీ సుందరాచారి ఆత్మాభిమానంతో తన జీవితాన్ని గడిపారని, ఆయన రచించిన మందర భారత, సుందర రామాయణములు ప్రచురింపబడినప్పుడని శ్రీ జానుముద్ది పాలుమ్ చ్యాస్త్రి సభలో తెలియజేశారు.

శ్రీ జి. సి. సుబ్బయ్య ప్రతిపాదించిన సంతాప తీర్మానాలను సభలో ఆమోదించారు,

సంధ్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం

సంధ్యాల, ఏప్రిల్ 20: స్థానిక తమ్మారి శేషయ్య ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 17 వ వార్షికోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ వి. రామప్పయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది. కడప—కర్నూలు కాల్వ ఎగ్జిక్యూటివ్ ఇంజనీ

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు: టి. పి. ఎస్. తీర్మానం

హైదరాబాదు, ఏప్రిల్ 21 ఉద్యోగాలు, విద్య, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, పారిశ్రామికాభివృద్ధి తదితర ప్రజల సంక్షేమ కార్యకలాపాల విషయాలలో తెలంగాణా వారికి అన్యాయాలు, నిర్లక్ష్యత కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఆవశ్యకతను తెలంగాణా ప్రజాసమితి పునరుద్ఘాటించింది.

స్థానిక ప్రజల పాత్రుల రక్షణకు, పరిపాలన వికేంద్రీకరణకు వీలుగా దేశం చిన్నచిన్న రాష్ట్రాలుగా విభజించబడాలన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ కోర్కెకు ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు కోర్కె అనుగుణంగానే వుందని సమితి స్పష్టం చేసింది.

సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది.

శ్రీమతి ఇందిర 11 ఏండ్ల పాలనలోను, ఎమర్జెన్సీ కాలంలోను స్వాతంత్ర్యం, మౌలిక విలువలు, ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం అసువులు బాసిన అమర వీరులకు కార్యవర్గం జోహారు అర్పించింది. అత్యాచారాలను, అన్యాయాలను ధైర్యంగా ఎదుర్కొని వోటు పాక్కు ద్వారా జనతా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించిన దేశ ప్రజలను అభినందించింది.

"మౌర్కి నిబంధనలను రాజ్యాంగంలో చేర్చడానికి 1972 లో శ్రీమతి గాంధి అంగీకరించారు. కాని వాగ్దానభంగం గావించి వాటిని సుప్రీంకోర్టు తీర్పు కూడా లెక్కచేయకుండ రద్దు చేయించారు. ప్రత్యేక బడ్జెటు, ప్రాంతీయ సంఘం లేకుండ చేశారు. స్వతంత్ర పథకం ప్రకటించారు. ఆపిదమ ఈ ప్రాంతం ప్రజలపట్ల అన్యాయాలు మిక్కువవుతూ వస్తాయి." అని ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

సమావేశానికి శ్రీయుతులు లక్ష్మీకాంతారావు (ఎస్.జి.ఇ.), ఏ. నారాయణ (సమితి యూత్ కన్వీనరు) ఉపేంద్రరావు (ఖమ్మం) కుసీన్ జహాన్ (హైదరాబాద్) ఓ. ఎస్. కేంకటస్వామి (కంటోన్మెంటు), టి. ఎస్. వెంకటరంగం (హైదరాబాద్) షేక్ అహమద్ (ఎస్.జి.ఇ.), జి. ఎం. అంజయ్య (సికింద్రాబాద్), బాబూరావు (బోలారం), అంజనేయులు (కరీంనగరు), శంకరయ్య (కైరతాబాదు), కె. నరసింహ (సికింద్రాబాద్). బి. మధుసూదన్, పి. జనార్దనరెడ్డి, జీతల్ సింగ్ అయ్యరి, పి. జె. నూరి హాజరయారు.

శ్రీ బి. డి. జత్తితో పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: పశ్చిమ జర్మనీ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీహాన్స్ డీట్రిచ్ జెన్‌షర్ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీబి.డి.జత్తి బుధవారం కలుసుకుని 30 నిముషాలు సేపు ఇష్టాగోష్ఠి జరిపారు. అంతకుముందు ఆయన రాజఘాట్‌ను సందర్శించారు.

రాష్ట్రంలో విత్తనాల నాణ్య నిర్ణయ సంస్థ ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ప్రభుత్వ విత్తనాల అభివృద్ధి సంస్థ సేకరించే విత్తనాల నాణ్యం పరీక్షించడానికి ఆంధ్రప్రదేశ్‌లో స్వయం నిర్వహణాధికారాలు గల ఒక విత్తనాల నాణ్య నిర్ణయ సంస్థ ఏర్పాటవుతుంది. ఇది భారతీయ దుస్సాహసిక సంస్థ పద్ధతిలో పని చేస్తుంది. అన్నిస్థాయిలలోను మొలకెత్తే రకతో సహా విత్తనాల నాణ్యతను ఈ సంస్థ పరీక్షిస్తుంది.

రాష్ట్ర—ఆహార వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ బి. ప్రతాపరెడ్డి ఈ సంగతి వెల్లడించారు. జాతీయ విత్తనాల సంస్థ, వ్యవసాయ శాఖ అధికారులతో జరిగిన చర్చలలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ విత్తనాల సంస్థ ఏర్పాటయిన మొదటి ఏడాదిలో బాగా పనిచేసిందని చెప్పారు. గత రాబి తరుణంలో 5 లక్షల రకాల మిశ్రమ జాతి విత్తనాలు రాష్ట్రంలో 6400 ఎకరాలలో పెర్సూరు చోట్ల మొలకెత్తినవి తెలిపారు. 32 వేల క్వింటాల్స్ జొన్న, 9500 క్వింటాల్స్ నజ్జ, 7400 క్వింటాల్స్ మొక్క జొన్న, 3 వేల క్వింటాల్స్ వరి విత్తనాలు రానున్న ఖరీఫ్ తరుణంలో రైతులకు పంపిణీ జాగలవని వివరించారు.

విత్తనాల ప్రాసెసింగు కర్మాగారాలు తణుకు నిజామాబాదు, కాళహస్తి, విజయవాడలలో పనిచేస్తున్నాయని, మరో మూడు నాలుగు కేంద్రాల త్వరలో ఏర్పాటు కాగలవని చెప్పారు. దుర్భిక్షం, తుఫాను, గోదావరి అనకట్టకు గండి ముప్పుగల కారణాల మూలంగా రాష్ట్రంలో ఈ ఏడాదిలో ఆహారోత్పత్తి 75 లక్షల టన్నులు వుండవన్నని తెలియజేశారు. నిరుడు సమారు 92 లక్షల టన్నులు ఉత్పత్తి అయింది.

పొగాకు పశువుల ఆస్పత్రికి భూరి విరాళం

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, ఏప్రిల్ 21 కొలకుంట్లతాలూకా చాకరాజుపేట గ్రామంలో ప్రముఖ రైతు శ్రీ వడ్లమూడి వెంకటకృష్ణయ్య 3 ఎకరాల భూమిని ఉన్నత ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులు నివేశమునకు, 1 ఎకరా భూమిని పశువుల ఆస్పత్రికి దానంగా వుచ్చారుం.

లోక్‌సభ సభపతి డి. సంజీవరెడ్డి గడిచిన గురువారం ఆ గ్రామం వచ్చినపుడు పాటశాలకు పునాది రాయి వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కోవెలకుంట్ల శాసనసభ్యుడు శ్రీ గవినోగ్ బహిరంగసభకు అధ్యక్షత వహించారు. సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కె. అంకిరెడ్డి మాట్లాడారు. సభపతి డా సంజీవరెడ్డి భూమి విరాళ మొసగిన దాతను అభినందిస్తూ, ప్రజోపయోగమైన కార్యక్రమాలకు దేశంలోని భూస్వాములు, ధనవంతులు ముందుకు రావాలన్నారు. జిల్లావైద్యాధికారి డా: రాధాకృష్ణారెడ్డి, పశువైద్యశాఖ డిప్టీ డైరక్టరు డా: యోగిరెడ్డి, ఉయ్యాలవాడ డాక్టర్లు చట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన సమారు 7వేల జనం వచ్చి వున్నారు.

కాళేశ్వరం జీర్ణోద్ధరణ కార్యక్రమాలు

హైదరాబాద్, ఏప్రిల్ 21: శ్రీకాళేశ్వర క్షేత్ర జీర్ణోద్ధరణసంగం అధ్యక్షులు శ్రీ జవ్వాది చొక్కారావు గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుతో కాళేశ్వరక్షేత్ర జీర్ణోద్ధరణ కార్యక్రమాలను గూర్చిన సమీక్ష చేశారు.

మహాదేవపురం నుంచి కాళేశ్వరానికి 17.07 కిలో మీటర్ల తారు రోడ్డు వెయ్యడానికి 37 లక్షల 42 వేల పథకానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని శ్రీ చొక్కారావు వెల్లడించారు. ఈ రహస్తాన్నగా నిర్మాణం గావడానికి ఆంధ్రప్రదేశ్ నిర్మాణ సంస్థకే పప్పగించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు.

కాళేశ్వరంలో ఆలయానికి ప్రాకార నిర్మాణం జరుగుతోంతున్నారు. తిరుమల — తిరుపతి దేవస్థానం వారిని ఖరీదైన గదులనప్రతిపాదన కట్టాలని కోరామని యాత్రికులకు వారు ఆహారం వెయ్యడలసి ఉన్నదన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంవారు కాళేశ్వరక్షేత్రం సూర్తి అయినదన్నారు.

29 నుంచి రాష్ట్ర మంతటా సమ్మెకు సెంట్రల్ బాంకు సిబ్బంది నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 21: సెంట్రల్ బాంకుకు ఆంధ్ర ప్రదేశ్‌లోగల అన్ని బ్రాంచిలలోను 29 నుంచి పూర్తి సమ్మె జరుపడానికి ఆ బాంకు ఉద్యోగుల సంఘం నిశ్చయించింది. తమ 17 కోర్కెలు సాధించుకోడానికిగాను వీరు సంగళవారంనుంచి 6వ నిరాహారదీక్ష కూడాపాగిన్నవ్వారు.

హైదరాబాదులో బాంకు ప్రాంతీయ కార్యాలయం నుంచు, విజయవాడలోని ప్రాంతీయకార్యాలయంముందు రెండు నిరాహార దీక్షా శిబిరాలు నెలకొల్పారు. ఇక్కడి శిబిరానికి ఈ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు డా. రాజబహదూర్ గౌడ్ ప్రారంభోత్సవం జరిపారు. వరంగల్లులో 3వ శిబిరం ఏర్పాటు చేస్తున్నారు.

తమ సంఘం కార్యవర్గంలోని వారి బదిలీలను ఉపసంహరించాలని, సీనియర్ సెల్కెడ్ సమాస్థానాలు ప్రమోట్ చేయాలని, సిబ్బంది సహకార క్రెడిట్ సంఘానికి వోవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం కల్పించాలని, సీతాఫల్ నుండి బాంకు బ్రాంచిలో హోవర్ క్లెం జీతం ఇచ్చేలాగని వారు కోరుతున్న కోర్కెలలోకొన్ని. ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో కలిపి ఏర్పాటైన ఈ ప్రాంతం దెబులపలినుంచి అధికారులను అక్కడికి బదిలీ చెయాలాన్ని ఈ సంఘం విరసించింది.

ఆంధ్రప్రదేశ్ బాంకు ఉద్యోగుల సమాఖ్య ఏరిసమ్మెకు మద్దతునిస్తోంది. వీరు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించేముందు 15, 16, 18 తేదీలలో ప్రదర్శనలు జరిపారు.

లారీ ప్రమాదంలో పిల్లవాని మృతి

నిర్మలగూడ, ఏప్రిల్ 20: ఇక్కడ నల్గొండ రోడ్డు చౌరస్తావద్దగల పెట్రోల్ బంక్ దగ్గర ఆదివారం పొయంత్రం జరిగిన లారీ ప్రమాదంలో ఒక బాలుడు తల నలిగి చెడుడు బరుటకి చిమ్మి అక్కడి కక్కడే మరణించాడు. ఆ లారీ పెట్రోలు బంక్ నుండి వెనుకకు వస్తుండగా సక్కా శ్రీనివాస అనే ఆ 6 సంవత్సరాల బాలుడు దాని వెనుక చక్రంక్రింద పడిపోయాడు. లారీ డ్రైవర్ సరాల సత్యనారాయణను పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. వెంకటేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో దేహదర్యాప్తు జరుగుతోంది. (స్వ. వి.)

జోగిపేటవద్ద బస్సుక్రింద పడి బాలుని మృతి

జోగిపేట, ఏప్రిల్ 20: ఇక్కడికి 5 కిలోమీటర్ల దూరములోనున్న అల్మాయిపేట బస్సు స్టాండువద్ద వాకిట సత్యయ్య అనే బాలుడు ఆర్.టి.సి. బస్సుకిందపడి వెంటనే మరణించినాడు. సత్యయ్య అల్మాయిపేట వాస్తవ్యుడు. చాల బీద కుటుంబీకుడు. ఎల్కపూర్‌నుంచి హైదరాబాదు వెళ్లే ఈ బస్సు డ్రైవర్ శ్రీ సుల్తాన్ ఉస్మాన్‌ను స్థానిక పోలీసులు అరెస్టుచేసి కేసు నమోదు చేసినారు. స్థానిక వైద్యశాలలో శవ పరీక్ష జరిగినది. (స్వ. వి.)

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— కల్పన—దీపక్, దీగల్, రాజేశ్వర్ బంగారు బొమ్మలు—సుదర్శన్—70, మారా, నిత్రాణి. దేశోద్ధారకులు—సంగం. స్టేపాల—సుదర్శన్—35. నోము—ప్రభాత్, అంజలి. అలు మగలు—బసంత్, పారడైజ్. దాన వీర శూర కర్ణ— శాంతి. సిపాసగాళ్లు—నోబుల్. గురువును మించిన శిష్యుడు—కుమల్. కురుక్షేత్రం—అమర్. నిప్పులాంటి మనిషి—అలంకార్. సీత గీత దాటితే—సెలక్ట్. జడ్జీగారి కోడలు—అప్సర.

హిందీ:— ఝరుక్ పీర్—రామకృష్ణ—70, అశ్క్, స్కైలైన్, శ్యామ్, శోభన, నటరాజ, వెంకటేశ. ఖాన్‌దాన్—లత. బిందిగీ—రామకృష్ణ—35. గూంజఉఠాటీహవాయ—అశోక్, మనోహర్. ముక్తి—రాయల్. శ్రీ లామజ్జు—దిల్‌షాద్. దోసంబర్‌కే అమీర్—పాలస్, ఆశా, ప్రకాష్, బాలాజి, అజంతా. అబీ క్యా హోగా— విక్రాంతి, టివోలి. ఆనురోద్—నవ్‌రంగ్, ప్రశాంత్. "పెదాన్"—శ్రీ శాయి. షరాబత్—కల్పన. ఆశీబాబా—నర్తకి. రోటీ కపడా, అవుర్ మకాన్—సుధా. రబ వాలా—రహత్‌మహల్. ఇంతెకామ్—మినర్వా.

తమిళం:— పింజమనస్—ప్రింలాండ్.

ఇంగ్లీషు:— ది బర్గ్‌లర్స్—లిబర్టీ. "స్లీపర్"—శ్రీనివాస—35. పాల్ అండ్ మై కాల్—స్టాజ్. "ది రూత్ లెస్ ఫోర్"—లైట్ హౌస్. ది. టవరింగ్ ఇన్‌ఫెర్నో—సంగీత్.

ఉదయం సినిమాలు

తెలుగు:— చిల్లరదేవుళ్లు—సుదర్శన్70. వినోదాదేవదాసు—ప్రభాత్. అఖండుడు—వెంకటేశ. జరుగుతున్న కథ—సుదర్శన్35. కలవారుకుడు— సంగం. ధర్మదాత—కుమల్ లక్ష్మీకటాక్షం—శాంతి. మనవడికోసం—నోబుల్, స్వామి. గాజుల కిష్టయ్య—లత.

ఇంగ్లీషు:— ఇట్స్ హాట్ ఇన్ పారడైజ్—అజంతా. టు సర్ విత్ లవ్—లిబర్టీ.

హిందీ:—బాదల్—జమ్రుద్. అన్‌హోనే—అశోక్. కాజఖీనాన్—నవ్‌రంగ్. నిషాంత్—సంగీత్. అమానత్—దిల్‌షాద్.

కన్నడ:—సంధియరాజా—బసంత్.

పంజాబీ:— చక్రహో జవాని బుదేను—విక్రాంతి.

తమిళం:—అపూర్వ రాగంగల్—ప్లజా. కల్యాణం— కల్యాణం—ప్రశాంత్.

రాష్ట్రంలో సి. ఎఫ్. డి. పునః వ్యవస్థీకరణకు సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 20: రాష్ట్రంలో ప్రజాతంత్రకాంగ్రెస్‌ను పటిష్టం చేయడానికి గట్టి యత్నాలు జరుగుతున్నాయి. పార్టీలో పలువురు చురుకున్నందున కొత్త రక్తానికి తగిన ప్రాధాన్యమిస్తూ నిశాల ప్రాతిపదికపై, చైతన్యవంతమైన పార్టీయంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను రాష్ట్ర పార్టీ నాయకులు ఇటీవల కేంద్ర నాయకులకు వివరించినట్లు తెలుస్తోంది.

పార్టీ రాష్ట్రశాఖ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ శక్తిసామర్థ్యాలు చెప్పుకోతగిన వైనప్పటికీ సారథ్యం కొత్తవారికి అప్పగించాలనే భావం కలిగింది.

పార్టీ అవతరణ సమయంలో పాదవిడిగా ఏర్పాటు చేయబడిన రాష్ట్ర ప్రజాతంత్ర కాంగ్రెస్ కార్య నిర్వాహకులు ఇటీవల పార్టీ జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణకు తమ రాజీనామా పత్రాలను సమర్పించిన విషయం చదువరులకు విదితమే.

రాష్ట్రంలో అన్ని వర్గాలను కూడగట్టుకొని బలగం, కొత్త కార్యవర్గం ఏర్పాటుకు వీలుగా తాత్కాలిక కార్యనిర్వాహకులు రాజీనామా చేశారు.

ఈ రాజీనామాకు రాజకీయకారణాలు ఏమీ లేవని, పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఎక్కువ మంది పార్టీలో చేరుతున్నప్పుడు వారిని నడిపించగల ఆకర్షించగల సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం పార్టీ కార్యకర్తలకే యివ్వాలని అభిప్రాయ పడుతున్నారు.

రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లాకార్యవర్గాలను కూడా పటిష్టం చేసి, కార్యకర్తలను ఉత్తేజ పరచవలసిన అవసరం కలదని భావిస్తున్నారు. ఇందుకు వీలుగా, రాష్ట్ర, మహా సభ జరపాలని భావించబడుతోంది.

అఖిల భారత ప్రజాతంత్ర కాంగ్రెస్‌అధ్యక్షుడు, రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు రాష్ట్రానికి రావడానికి ఎప్పుడు వీలైతే అప్పుడు రాష్ట్ర మహా సభ జరపాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రజాతంత్రకాంగ్రెస్‌ను జనతాపార్టీలో విలీనం చేయాలనే వాదనను కూడా రాష్ట్ర ప్రజాతంత్ర కాంగ్రెస్ వర్గాల వారు సుముఖంగా లేరు.

పార్టీ జాతీయ కార్యవర్గం దోరణిని రాష్ట్ర నాయకులూ బలపరుస్తున్నారు. ఈ సందర్భంలో తొందరపాటు నిర్ణయాలు తగవని, జనతా పార్టీ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇస్తున్న దృష్ట్యా, పార్టీలు విలీనం కావాలనే వాదం అవసరమని, పిరిపి భావిస్తున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి తోనే, ప్రజాతంత్రకాంగ్రెస్ వ్యవహరించాలనే ఉద్దేశం బహుశంగా వుంది.

హిమాచల్‌ప్రదేశ్‌కు మరి 14 మంది మంత్రులు

సిమ్లా, ఏప్రిల్ 21. హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌లాల్ తమ మంత్రి వర్గంలో మరి 14 మందిని చేర్చుకొన్నారు. జనవరి చివరలో శ్రీ వై. ఎస్. పారమార్ రాజీనామా చేసినప్పటినుంచి ఇద్దరే మంత్రులు వున్నారు.

కొత్తవారిచేత గవర్నర్ శ్రీ ఆనంద్ ఉద్దీన్ అహ్మదుఖాన్ గురువారం ఉదయం రాజభవన్‌లో ప్రమాణాలు చేయించారు.

నగం వార్తలు

చింతలబస్తీలోని దనలా సమ్మేళన్ సమితి నూతన సంవత్సర కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగాయి. ప్రధాన సలహాదారుడు శ్రీ ఎం. ఆర్. శాస్త్రిరావు, అధ్యక్షుడు శ్రీ రాజాలవాల్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటరెడ్డి, కార్యదర్శులు శ్రీ ఎం. శంకరరావు, శ్రీ ఎం. బాబయ్య, సంయుక్తకార్యదర్శులు శ్రీ బి. సత్యంగారావు, శ్రీ జి. నరహరి, కోశాధికారి శ్రీ రోసీచంద్.

కల్పలత సూపర్‌బజారు కార్మిక సంఘం ఎన్నికలు ఈనెల 20న జరిగాయి. శ్రీ బద్రి విశాల్‌పిట్టి నాయకత్వంలోని సిందు మజ్దూర్ సభకు 367 వోట్లు లభించాయి. ఐ. ఎన్. టి. యు. సి.కి అనుబంధమైన శ్రీ నవాజ్‌ఖాన్ అధ్యక్షతన గల సూపర్ బజారు ఉద్యోగుల సంఘానికి 113 వోట్లు వచ్చాయి.

హనుమాన్ వ్యాయామశాల చదరంగం క్లబ్ (సుల్తాన్ బజారు) వారు ఈనెల 26 నుండి వ్యాయామశాల ఆవరణలో మొట్టమొదటి చదరంగం పోటీలను జరుపుతారు. పాల్గొనదలచువారు క్లబ్ కన్వీనర్ శ్రీ ఎల్. నాగేంద్రకు ఈనెల 25 లోపల ఎంట్రీలు పంపాలి. తదితర వివరాలకు ఆయనను సంప్రదించాలి.

హైదరాబాదు పబ్లిక్ గార్డెన్‌లోని డా. సరూప్ వెస్ట్ కంట్రోలు సంస్థ యూజ మూర్వానికి లక్కడి కార్మికులకు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని పరిష్కార నిమిత్తం హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిదేశించింది.

జహీర్‌బాగ్ చౌరస్తా నుండి సాత ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ తూర్పు గేటు వరకు ఇరు వైపుల ఉదయం 8 గం. నుండి రాత్రి 9గం.వరకు లారీలు ఆపటాన్ని నిషేధించినట్లు పోలీసు కమీషనరు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు.

రాష్ట్ర నాటక కళామితి ఆధ్వర్యాన పిసి దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు రచించిన 'ఇది ఒక సినిమా కథ', శ్రీరంగం శ్రీదరాచార్య వ్రాసిన 'ప్రతిధ్వనులు' నాటికలు రవీంద్రభారతి మినీ థియేటర్‌లో ఇటీవల ప్రదర్శింప బడినాయి.

ఇటీవల "నేటి భారతదేశంలో కుటుంబ నియంత్రణ ప్రాధాన్యత" అనే అంశంపై డిగ్రీ కళాశాల విద్యార్థులకు జరిగిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన విజేతలకు ధైర్యరత్నం బహుమతులను పంపిణీ చేశారు.

సహకార శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ టి. డి. జగదీశ్ అతిథులకు స్వాగతం చెప్పారు.

మే 1 నుండి విద్యుచ్ఛక్తి డిప్లొమా ఇంజనీర్ల సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 21: ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలిలో పనిచేస్తున్న డిప్లొమా ఇంజనీర్లు, తమ కోర్కెల సాధన కోసం మే 1 వ తేదీనుండి సమ్మె చేయాలని నిర్ణయించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి డిప్లొమా ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. గోవర్ధన రెడ్డి (ఎం. టిఐ. ఏ.) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. మధుసూదనరెడ్డి గురువారం మధ్యాహ్నం ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు. ఈ నోటీసు విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షునికి అధికారపూర్వకంగా తెలియజేశారు.

శ్రీ గోవర్ధనరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి మండలిలో పనిచేస్తున్న డిప్లొమా ఇంజనీర్ల సమస్యలు చిరకాలంగా అపరిష్కృతంగా వున్నాయని అన్నారు. విద్యుత్ శక్తి సిబ్బంది సమ్మె చేస్తే వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు దెబ్బ తినగలవని, కావున ముఖ్యమంత్రి ఈ సందర్భంలో వెంటనే జోక్యం చేసుకొని, సమస్యల పరిష్కారానికి కమిటీ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, శ్రీ గోవర్ధన రెడ్డి విజ్ఞప్తి చేశారు.

1969 లో తెలంగాణా ఉద్యమంలోగాని, తర్వాత ఆంధ్ర ఉద్యమం సమయంలోగాని విద్యుచ్ఛక్తి డిప్లొమా ఇంజనీర్లు ప్రజా శ్రేయస్సుదృష్ట్యా ఆందోళనలో పాల్గొనలేదని, 7 సంవత్సరాలు అయినా తమ సమస్యలు పరిష్కారం కానందున, గత్యంతరం లేక ఇప్పుడు సమ్మెకు దిగవలసి వచ్చిందని శ్రీ గోవర్ధనరెడ్డి వివరించారు.

విద్యుత్ డిప్లొమా వారికి సూపర్‌వైజర్ పదవికి దిగువ 17 రకాల ఉద్యోగాలు వున్నాయని, అందువల్ల చాలా మంది సూపర్‌వైజర్ పదవి చేరకుండానే పదవీ విరమణ చేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

పంచాయతీరాజు, మునిసిపాలిటీ, పబ్లిక్ వర్క్స్‌శాఖలో పని చేస్తున్న డిప్లొమా ఇంజనీర్లకు 5 ఏండ్లలోనే ప్రమోషన్‌లు లభిస్తున్నాయని, అయితే విద్యుచ్ఛక్తి మండలిలో గల 3 వేల మంది డిప్లొమా ఇంజనీర్లలో 2 వేల మంది సూపర్‌వైజర్ పదవి కంటె తక్కువ స్థాయిలో వున్నారని, అందులో 1300 మంది వర్క్ చార్జ్‌డ్ సిబ్బందిగా పని చేస్తున్నారని, వీరు 6 నుండి 13 ఏళ్ళవరకు ఆ పదవులలో వున్నారని శ్రీ గోవర్ధన రెడ్డి వివరించారు.

ప్రస్తుతం వున్న విద్యుచ్ఛక్తి మండలి నియమ నిబంధన ప్రకారం డిప్లొమా ఇంజనీర్లకు ప్రమోషన్‌లు వచ్చే అవకాశమే లేదని, కావున నిబంధనలను తగు విధంగా సూర్పు చేయాలని ఆయన కోరారు.

తాము శాంతి సంఘం అధ్యక్షుడుగా వున్న మూడేళ్ళ కాలంలో విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షునితో 142 సార్లు కల్పుకున్నా డిప్లొమా ఇంజనీర్ల సమస్యలు పరిష్కారం కాలేదని శ్రీ గోవర్ధన రెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలికి ఇతర రాష్ట్రాలలో వున్న సిబ్బందికి వేతనాలలో గల తీవ్ర వ్యత్యాసాలు ప్రధాన కార్యదర్శి శ్రీ మధుసూదన రెడ్డి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన చేతన నిర్మాయక సంఘం సిఫార్సుల మేరకు డిప్లొమా ఇంజనీర్లకు జీతాలు చెల్లించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో సి. ఎఫ్. డి. పునః వ్యవస్థీకరణకు సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 20: రాష్ట్రంలో ప్రజాతంత్రకాంగ్రెస్‌ను పటిష్టం చేయడానికి గట్టి యత్నాలు జరుగుతున్నాయి. పార్టీలో పలువురు చురుకున్నందున కొత్త రక్తానికి తగిన ప్రాధాన్యమిస్తూ నిశాల ప్రాతిపదికపై, చైతన్యవంతమైన పార్టీయంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను రాష్ట్ర పార్టీ నాయకులు ఇటీవల కేంద్ర నాయకులకు వివరించినట్లు తెలుస్తోంది.

పార్టీ రాష్ట్రశాఖ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ శక్తిసామర్థ్యాలు చెప్పుకోతగిన వైనప్పటికీ సారథ్యం కొత్తవారికి అప్పగించాలనే భావం కలిగింది.

పార్టీ అవతరణ సమయంలో పాదవిడిగా ఏర్పాటు చేయబడిన రాష్ట్ర ప్రజాతంత్ర కాంగ్రెస్ కార్య నిర్వాహకులు ఇటీవల పార్టీ జాతీయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణకు తమ రాజీనామా పత్రాలను సమర్పించిన విషయం చదువరులకు విదితమే.

రాష్ట్రంలో అన్ని వర్గాలను కూడగట్టుకొని బలగం, కొత్త కార్యవర్గం ఏర్పాటుకు వీలుగా తాత్కాలిక కార్యనిర్వాహకులు రాజీనామా చేశారు.

ఈ రాజీనామాకు రాజకీయకారణాలు ఏమీ లేవని, పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఎక్కువ మంది పార్టీలో చేరుతున్నప్పుడు వారిని నడిపించగల ఆకర్షించగల సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం పార్టీ కార్యకర్తలకే యివ్వాలని అభిప్రాయ పడుతున్నారు.

రాష్ట్ర కార్యవర్గంతో పాటు జిల్లాకార్యవర్గాలను కూడా పటిష్టం చేసి, కార్యకర్తలను ఉత్తేజ పరచవలసిన అవసరం కలదని భావిస్తున్నారు. ఇందుకు వీలుగా, రాష్ట్ర, మహా సభ జరపాలని భావించబడుతోంది.

అఖిల భారత ప్రజాతంత్ర కాంగ్రెస్‌అధ్యక్షుడు, రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు రాష్ట్రానికి రావడానికి ఎప్పుడు వీలైతే అప్పుడు రాష్ట్ర మహా సభ జరపాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రజాతంత్రకాంగ్రెస్‌ను జనతాపార్టీలో విలీనం చేయాలనే వాదనను కూడా రాష్ట్ర ప్రజాతంత్ర కాంగ్రెస్ వర్గాల వారు సుముఖంగా లేరు.

పార్టీ జాతీయ కార్యవర్గం దోరణిని రాష్ట్ర నాయకులూ బలపరుస్తున్నారు. ఈ సందర్భంలో తొందరపాటు నిర్ణయాలు తగవని, జనతా పార్టీ ప్రభుత్వానికి పూర్తి

V.V.D కొబ్బరి నూనె

అందమైన, మెత్తని జుత్తును ఒత్తుగా పెంచుతుంది.

4, 1½, 1కి రంగులలోనూ, ½ కిలో ప్లాస్టిక్ పంచులలోను లభ్యమవుతుంది.

వి. వి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్ తుత్తుకుడి.628 001

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, పులివెందుల టెండరు నోటీసు

Roc. No. 166 / OV / 76. తేది :15—4—77

ఈ క్రింద కనపరచిన పనులకు నిర్ణీత ఫారములలో నీలువేయబడిన టెండర్లు 30—4—77 వ తేదీన సాయంత్రము 3 గం. లకు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, రహదారులు మరియు భవనములశాఖ, జిల్లా పరిషత్, మునిసిపాలిటీ, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు జాబితాలో నమోదుకాబడిన కంట్రాక్టర్ల వద్దనుండి అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటి, సెక్రటరీగారు తీసుకొందురు. ఆదేరోజు సాయంత్రము 3.30 గంటలకు టెండరు దార్లు లేక వారిచే అధికారము పొందిన ఏజెంట్లు సమక్షమున తెరువబడును.

వరుస నెం.	పని వివరములు	ఇ.యం.డి	టెండరు ఫారము ఖరీదు	కంట్రాక్టు కాల పరిమితి	అగ్రిమెంటు రకము
		రు.	రు.		
1.	పులివెందుల మార్కెట్‌యార్డు నందు కమర్షియల్ ప్లాటుఫారమునకు ట్రస్సులు మరియు ఆర్.ఎస్.జె. కాలమ్సు మొదలగునవి సరఫరా చేసి బిగించుట.	400	10	1 నెల	యల్.యస్
2.	పులివెందుల మార్కెట్‌యార్డు నందు పశువుల షెడ్డుకు

విద్యుత్ ఇంజనీర్లకు కేటాయించిన ఖాళీల భర్తీకి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21: పట్టభద్రులైన విద్యుత్ ఇంజనీర్ల కోసం ఉద్దేశించబడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి ఇంజనీర్ల సంఘం అధికారులకు విజ్ఞప్తి చేసింది.

ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. రంగయ్య బుధవారం ఇక్కడ జారీచేసిన ఒక ప్రకటనలో పట్టభద్రులైన ఇంజనీర్లు నిర్వహించవలసిన పదవులను డిప్లొమా వారు నిర్వహిస్తున్నారని తెలియ జేశారు. జూనియర్ ఇంజనీర్ పదవులను పట్టభద్రులను సూపర్‌వైజర్ పదవులను డిప్లొమా వారికి వర్గీకరిస్తూ 11—7—75న ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, సామర్థ్యాన్ని బట్టి ఆయా పదవులకు విద్యార్హతలను ప్రభుత్వం వర్గీకరణ చేసిందని ఆ ప్రాతిపదికపైనే పదవులను భర్తీచేయవలసిందిగా మా సంఘం ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నదని ఆయన తెల్పారు. వర్గీకరణ విధానం అమలు కావడంలేదని, పట్టభద్రులైన జూనియర్ ఇంజనీర్లు, నిర్వహించవలసిన పెక్కు ఉద్యోగాలకు డిప్లొమా వారు నిర్వహిస్తున్నారని శ్రీరంగయ్య తమ ప్రకటనలో వివరించారు.

జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలకు ఖాళీలు వచ్చినప్పుడు 3 స్థానాలు పట్టభద్రులకు ఇస్తే, 2 స్థానాలు డిప్లొమా వారికి ఇవ్వబడుతున్నాయని ఆయన అన్నారు.

కాపున ఇంజనీరింగ్ పట్టభద్రులకు వుద్దేశించి బడిన ఖాళీలను, పట్టభద్రులైన వారితోనే వెంటనే భర్తీ చేయాలని, విద్యుచ్ఛక్తి మండలికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి చెందిన 10 వేల మంది డిప్లొమా ఇంజనీర్లు 19వ తేదీన కోర్కెల దినోత్సవం జరిపారు. వారు రాజభవన్‌కు వూరేగింపుగా వెళ్లి గవర్నర్‌కు 9 కోర్కెలతో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లా ప్రధాన కేంద్రాలలోను, విద్యుత్ ప్రాజెక్టులు వున్నచోట్ల కూడా వీరి కోర్కెల దినోత్సవం జరిగింది.

అగ్ని ప్రమాదంలో భార్య, బిడ్డ మృతి: భర్తకు ప్రమాదావస్థ

(ప్రత్యేక విలేఖరి)

హైదరాబాదు, ఏప్రిల్ 21 : సికింద్రాబాద్ బన్సీలాల్‌పేటలో 19 రాత్రి ఒక గుడిసె అగ్నిప్రమాదానికి గురై తల్లి, కొడుకులు మరణించారు. తండ్రి ప్రమాదమైన కాల్పులు గాయాలకు లోనైనాడు. తల్లి వయసు 20 సంవత్సరాలు, కొడుకు 7 నెలల పసికందు.

అగ్నిప్రమాదం సంభవించినప్పుడు అశోక్, అతని భార్య లక్ష్మి, కొడుకు నరసింగరావు ఆ గుడిసెలో నిద్రపోతున్నారు. కిరోసిన్ దీపం గడ్డి మీద పడి అంటుకుని నిముషాలు వ్యాపించాయి. నిముష్లో మంటలు తీవ్రంగా గాయపడగా, వారిని గాంధీ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అక్కడ తల్లీ, బిడ్డ మరణించారు.

విషం సేవించి ఇద్దరి ఆత్మహత్య

నగరంలో ఒక 18 సంవత్సరాల యువకుడు, 11 సంవత్సరాల బాలిక విషం త్రాగి మంగళ, బుధవారాల్లో మరణించారు. ఈ రెండు సంఘటనలకు ఒక దానితో మరొకదానికి సంబంధంలేదు.

జూనుమూవద్ద మీర్జామీర్ అహమ్మద్ ఆలీ బేగ్ అనే యువకుడు సోమవారం విషం త్రాగినందున మంగళవారం మరణించాడు. పంజాగుట్టలో నమీపాన గల జంగంమెట్‌లో ఒక బాలిక విషం త్రాగి బుధవారం మరణించింది.

సమాధి సమీపాన విధవరాలి శవం

బన్సీలాల్‌పేట గోరీబాబ్జీ వద్ద 55 యేండ్ల విధవరాలి శవం బుధవారం కనబడింది. ఆమె గోధుమరంగు చీర, గులాబి రంగు జాకెట్టు ధరించి ఉంది. ఈమె ఎవరో గుర్తించేందుకు ప్రయత్నం జరుగుతోంది. శవపరీక్ష జరిపి, గాంధీ ఆసుపత్రి శవాగారంలో ఈ మృతదేహాన్ని భద్రపరిచారు.

హైదరాబాద్ జిల్లా రచయితల సభలు

విజయవాడ, ఏప్రిల్ 21: జ్ఞానిక సాహితి సమితి ఆధ్వర్యంలో 24న ఇక్కడ హైదరాబాద్ జిల్లా (జంట నగరాల మినహాయించి) రచయితల సభలు జరుగుతాయి. త్రియుతులు ముదిగొండ వీరభద్రమూర్తి, పి. రాజేశ్వరి, వోగేటి అచ్యుత రావు శాస్త్రి, ప్రభృతులు కవులు, రచయితలు, పాల్గొంటారు. ఎక్కువ సంఖ్యలో పాల్గొనవలసి సమితి విజ్ఞప్తి చేస్తోంది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha-krishna, Phones: 86992, 85867.



నెల్లూరు జిల్లా: మహాలక్ష్మి పిక్చర్స్ ద్వారా